నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,25 జూలై 2024


# ఆవా ఇళ్ల పట్టాల స్థలాలు పరిశీలన - కలెక్టర్ ప్రశాంతి

**మధురపూడి, మేజర్ న్యూస్ :** ఆవా భూములలో గృహ లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణి పై ప్రజా ప్రతినిధులు తెలియ చేసిన అంశాల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. బుధవారం కోరుకొండ మండలం కాపవరం , బురుగుపూడి గ్రామాల్లో అధికారులతో కలిసి కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల పంపిణీ పథకంలో భాగంగా ఆవ ప్రాంతంలోని కాపవరం, బూరుగు పూడి గ్రామాల్లోని 361 ఎకరాల్లోని భూములను ఇళ్ల స్థలాల కోసం అర్జీ పెట్టుకున్న లబ్దిదారులకు పట్టాలని జారీ చెయ్యడం జరిగిందన్నారు. ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో నూతనంగా ఎన్నికైన గౌరవ ప్రజా ప్రతినిధుల సమక్షంలో అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆ సమావేశంలో భాగంగా పలువురు ప్రజా ప్రతినిధులు ఆవ భూములలో ఇళ్ల పట్టాల పంపిణి చెయ్యడం జరిగిందన్నారు. అక్కడ ఇళ్ల నిర్మాణాలకు అనుకూలత లేదని కలెక్టర్ దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఆ ప్రాంతం ముంపుకు గురి అయ్యే అవకాశం ఉందని, కలెక్టర్ ను పరిశీలన చెయ్యాలని కోరడం జరిగిందన్నారు. ఆ నేపథ్యంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆవ భూములు, ఇండ్ల స్థలాలు ముంపుకు గురి కాకుండా చూసేందుకు పరిశీలన చేసి, సమగ్ర సమాచారం సేకరించడం జరిగిందని, ఆమేరకు అధికారులు నివేదిక అందచేయాలని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం ముంపుకు గురికాకుండా చూసేందుకు ఇరిగేషన్ శాఖ పరంగా చేపట్టవలసిన చర్యలు పై క్షేత్ర స్థాయిలో సమీక్షించినట్లు తెలియచేసారు. రూట్ మ్యాప్‌ను అధికారులు వివరించినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, ఇరిగేషన్ డి ఈ – కే. ఆనంద బాబు, కోరుకొండ తహశీల్దార్ సుమలత తదితరులు ఉన్నారు.

## ఉప్పాడ తీర ప్రాంత రక్షణకు

# సమగ్ర ప్రణాళిక

### – జిల్లా కలెక్టర్ షాన్ మోహన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా యూ.కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామం కోతకు గురవుతున్న సముద్ర తీర ప్రాంత రక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు.

బుధవారం కలెక్టరేట్‌లో ఉప్పాడ తీర ప్రాంత రక్షణకు చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి సమగ్ర ప్రణాళిక రూపకల్పనపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. డీఎఫ్ఓ ఎస్.భరణి, నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ–మినిస్ట్రీ ఆఫ్ఎర్త్,సైన్స్ (ఎన్.సీ.సీ.ఆర్) జాయింట్ సెక్రటరీ డా.రమణ మూర్తి, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. నేమామం, ఉప్పాడ గ్రామాల్లో కోతకు గురవుతున్న సముద్ర తీర ప్రాంత, హెూప్ ఐలాండ్ ప్రాముఖ్యత, ఫిషింగ్ హార్బర్, కాకినాడ సీపోర్ట్ కార్యకలాపాలు, మడ అడవుల పరిరక్షణ, గత నలభై ఏళ్లుగా కోతకు గురైన తీరప్రాంతం, ఇతర ప్రాంతాల్లో సముద్రతీరం రక్షణకు చేపట్టిన చర్యలు, కాకినాడ పోర్టు నుంచి ఉప్పాడ వరకు తీరప్రాంతానికిసమగ్రఅభివృద్ధి ప్రణాళిక, భవిష్యత్తులో చేపట్టాల్సిన ప్రాజెక్టులు వంటి అంశాలపై రెవిన్యూ, పంచాయతీ, రోడ్డు భవనాల, ఏపీఐఐసీ, కెూడా, సర్వే, మత్స్య, ఇరిగేషన్, చేనేత, టూరిజం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలను సముద్రపు కోత నుంచి కాపాడేందుకు అవసరమైన ప్రణాళికలు రూపకల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు సంబంధించి తీర ప్రాంతలో వివిధ శాఖల ద్వారా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, భవిష్యత్తు అవసరాలు, తీర ప్రాంతంలోని వివిధ వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు

పెంచేందుకు అవసరమైన సూచనలు తెలియజేయాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఉప్పాడ సముద్రపు కోతకు గల కారణాలు, నివారణోపాయాలు, ఉప్పాడ తీరంలోనే సముద్రం ఎందుకు ముందుకు వస్తోంది? దీనికి గల కారణాలు, తీరాన్ని కోతకు గురి కాకుండా రక్షణ చర్యలపై ఎన్.సీ.సీ.ఆర్ జాయింట్ సెక్రటరీ డా.రమణ మూర్తి, ఇతర బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, ఉపాధి శిక్షణ అధికారి జి.శ్రీనివాసరావు, రోడ్డు భవనాలశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కాంతు, జిల్లా మత్స్య శాఖాధికారి కరుణాకర్, ఏపీఐఐసీ జేడ్ఎం ఎం.రమణారెడ్డి, టూరిజం, కాలుష్య నియంత్రణ మండలి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవనోపాధిని కొల్లగొట్టడానికి గత వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 217 రద్దు

### – అసెంబ్లీ సమావేశాలలో వనమాడి కొండబాబు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మత్స్యకారుల జీవనోపాధిని కొల్లగొట్టడానికి గత వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 217 ను రద్దు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో వనమాడి కొండబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మంత్రి అచ్చెన్ననాయుడు మాట్లాడుతూ మత్స్యకారులు శ్రేయస్సు కోసం, ఆర్థిక అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మత్స్యకారుల జీవనోపాధిని కొల్లగొట్టడానికి గత ప్రభుత్వం తీసుకువచ్చిన 217 జీవోను రద్దు చేస్తున్నట్లు అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశంలో కొండబాబు మాట్లాడుతూ దశాబ్దాలు కాలంగా మత్స్యకారులు స్థానికంగా ఉన్నటువంటి గ్రామ మరియు పంచాయతీ చెరువులపై మరియు రిజర్వాయర్లుపై స్థానిక మత్స్యకారులు ఆధారపడి అనేక కుటుంబాలు జీవనం సాగించేయని, ఆనాడు అన్న ఎన్టీఆర్ చెరువులను రిజర్వార్లపై పూర్తి హక్కులను ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీలకు అందించి మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరగగా, తదుపరి చంద్రబాబు నాయుడు మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి సబ్సిడీపై వలలు, ఐస్ బాక్సులు, టూ వీలర్స్ అందించి మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వనరులను సంపదను దోచుకోవ డమే కాకుండా మత్స్యకారులకు సంబంధించిన చెరువులను రిజర్వాయర్లు లను కూడా దోచుకోవడానికి జీవో నెంబర్ 217 తీసుకువచ్చిందని, జీవో నెంబర్ 217 ద్వారా చెరువులను రిజర్వాయర్లను ఆన్లైన్ టెండర్లు నిర్వహించి వైసిపి గుత్తందారులకు అప్పజెప్పేందుకు జగన్మోహన్ రెడ్డి కుట్రలు పన్నడం జరిగిందని, గత వైసిపి ప్రభుత్వంలో 217 జీవోను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులు ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంఘాలు అనేక నిరసనలు దీక్షలు చేపట్టినా రాష్ట్ర ప్రభుత్వం కనుకరించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 217ను రద్దు చేయడం జరుగుతుందని నారా చంద్రబాబునాయుడు తెలపడం జరిగిందని, మాట ఇచ్చిన ప్రకారం నేడు 217 జీవోను కూటమి ప్రభుత్వం రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మల్లిపూడి ఈశ్వర్ అభినందనీయులు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఇంట జరిగే ఫంక్షన్లకు అనవసర ఆర్భాటాలకు పోకుండా ఆ సొమ్మును సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించిన జనసేన పార్టీ కాకినాడ సిటి ప్రధాన కార్యదర్శి మల్లిపూడి ఈశ్వర్ అభినందనీయులు అని గైగోలుపాడు అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా. శ్రీను చంద్రా పేర్కొన్నారు. కాకినాడ 49వ డివిజన్ పరిధి గైగోలుపాడులోగల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో జనసేన పార్టీ కాకినాడ ప్రదాన కార్యదర్శి మల్లిపూడి ఈశ్వర్ ఆధ్వర్యంలో హెల్త్ సెంటర్కు 20 వేల రూపాయల కంప్యూటర్, ప్రింటర్ బహుకరణ కార్యక్రమం జరిగింది, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు కంప్యూటర్ ప్రింటర్ కావాలని జనసేన నాయకులు మల్లిపూడి ఈశ్వర్‌ను కోరారు. దాంతో తన సోదరుడు మల్లిపూడి మెహర్ చిన్ని పుట్టినరోజును పురస్కరించుకుని ప్రింటరును బహూకరించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా యు.పి.హెచ్.సి. వైద్యులు డా. శ్రీనుచంద్రాకు మల్లిపూడి మెహర్ చిన్ని, మల్లిపూడి ఈశ్వర్ లు అందజేసారు. డా. శ్రీనుచంద్రా మాట్లాడుతూ తాము కోరిన వెంటనే ప్రింటరును అందించిన మల్లిపూడి మెహర్ చిన్ని, మల్లిపూడి బాలు నగేష్, మల్లిపూడి ఈశ్వర్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తారు. మల్లిపూడి ఈశ్వర్ మాట్లాడుతూ కూటమి నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీల సూర్పిర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ జనసేన ప్రెసిడెంట్ మల్లిపూడి బాలు నగేష్, 49వ డివిజన్ వీర మహిళ అనసూరి రాజకుమారి, 49వ డివిజన్ కమిటి నాయకులు పెద్దా, పవన్, కళ్యాణ్ మణి, కిరణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యంకి సేవలు స్ఫూర్తిదాయకం

### – బాల మందిరం వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ శ్రీ

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** గ్రంథాలయ ఉద్యమ పితామహుడు, పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య సేవలు స్ఫూర్తిదాయక మైనవని బాల మందిరం వ్యవస్థాపక అధ్యక్షులు అంగర గోపాలకృష్ణ (కృష్ణ శ్రీ) అన్నారు. అయ్యంకి జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని గాంధీనగర్‌శాఖా గ్రంథాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. అయ్యంకి వెంకట రమణయ్య జయంతి సందర్భంగా మరియు గ్రంథాలయ ఉద్యమ నాయకులుపడవలపై సంచార గ్రంథాలయాలు ప్రవేశపెట్టిన స్ఫూర్తి ప్రదాత కీర్తిశేషులు కళా ప్రపూర్ణ పాతూరి నాగభూషణం వర్ధంతిసందర్భంగావీరి చిత్రపటాలకుపూల మాలలు వేసినివాళులుఅర్పించారు. ఈసందర్భంగా విశ్రాంత గ్రంథాల యాధికారి కూర్మవరపు సత్యనారాయణని దుస్సాలువతో సత్కరించారు. విశ్రాంత తెలుగు అధ్యాపకులు డి.వి.సత్యనారాయణ ,గ్రంథాలయాధికారి ములంపాక శ్రీనివాసరావు తదితరులు గ్రంథాలయ ఉద్యమ పితామహులైన అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం జీవిత విశేషాలను, గ్రంథాలయ ఉద్యమ విశేషాలను పాఠకులకు, విద్యార్థులకు వివరించడం జరిగింది.

# వాస్తవాలు ఎంక్వయిరీ చేయాలి

### – రాధాకృష్ణ కుటుంబానికి న్యాయం చెయ్యాలి – సంబంధిత అధికారిపై తగు చర్యలు తీసుకోవాలి

### – కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్‌కు ఏపీఎన్‌జిజివో వినతిపత్రం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మంగళవారం నుండి కనిపించకుండా పోయిన కాకినాడ జిల్లా ఫైలేరియా ఆఫీసు నందు సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కాంద్రేగుల రాధాకృష్ణ గురించి వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని వాస్తవాలు ఏవైతే ఉన్నాయో ఎంక్వయిరీ చేసి సంబంధిత అధికారిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కాకినాడ జిల్లా కలెక్టర్ కి ఏపీఎన్‌జిజివో అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామమోహన్‌రావు, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, జిల్లా మినిస్టీరియల్ అధ్యక్షులు బి.వీరాజీ, కోశాధికారి రాజా, కాకినాడ పట్టణ సంయుక్త కార్యదర్శి శివ ప్రసాద్, కే.రమేష్ బాబు, స్టేట్ కౌన్సిలర్ షేక్ అజీజ్ పాల్గొని కాంద్రేగుల రాధాకృష్ణ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ పరిధిలోని ఎఫ్ఆర్‌టిసి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కాంద్రేగుల రాధాకృష్ణను ఎఫ్ఆర్‌టిసి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి రోహిత గత కొంతకాలంగా నిరాధారమైన ఆరోపణలకు గురిచేసి, అమానుషంగా కక్ష గట్టి, ఆయనను సరెండరు చేయమని పై అధికారులను ఒత్తిడి చేసి సరెండర్ చేయించారని, ఎంక్వయిరీ వేయించి ఆయనను తీవ్ర మానసిక వేదనకు గురిచేసి ఆత్మహత్య చేసుకునే విధంగా వేధించారని ఎపి మెడికల్ & హెల్త్ మినిస్టీరియల్ సర్వీసెస్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావారు ఏపీఎన్‌జిజివో అసోసియేషన్‌కు లేఖ వ్రాయడం జరిగిందన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో, ఈ విషాద సంఘటనపై సమగ్రమైన మెజిస్ట్రీరియల్ విచారణను చేపట్టి, ఆత్మహత్యకు గురైన కాంద్రేగుల రాధాకృష్ణ కుటుంబానికి న్యాయం చేకూర్చాలని, ఈ విషాదానికి కారకులైన డాక్టర్ ఐ.సాయి రోహిత, మెడికల్ ఆఫీసర్‌పై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఏపిఎన్‌జిజివో అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పక్షాన కోరారు.

## జిల్లా దివ్యాంగుల పునారావాస కేంద్రం జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లా దివ్యాంగుల పునారావాస కేంద్రం (డి.డి.ఆర్.సి), చైర్మన్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా దివ్యాంగుల పునారావాస కేంద్రం (డి.డి.ఆర్.సి) ప్రగతి పై జిల్లా మానేజ్ మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా దివ్యాంగుల పునారావాస కేంద్రం, నిర్వహణ సంస్థ అయిన ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ, కాకినాడ సంస్థ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ ఎస్.పి.రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ కె.నారాయణ రెడ్డి, జిల్లా దివ్యాంగుల పునారావాస కేంద్రం కార్యక్రమాలు గూర్చి 2023–2024 వార్షిక ప్రగతిని కమిటీ సభ్యులకు వివరించారు. సహాయ సంచాలకులు, జిల్లా విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ, కాకినాడ జిల్లా పి.నారాయణమూర్తి జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి దివ్యాంగుల శిబిరాలకు డి.డి.ఆర్.సి. సిబ్బంది అందరూ పాల్గొని దివ్యాంగులకు అవసరమైనటువంటి కృత్రిమ పరికరాలను పొందుటకు మరియు వాటి నిర్వహన పట్ల, వికలత్వ నివారణ పట్ల, దివ్యాంగులకు ఉన్నటువంటి సదుపాయాలు పట్ల అవగాహన కార్యక్రమాలను మండల స్థాయిలో ప్రభుత్వ అధికారుల సమన్వయంతో నిర్వహించడం జరుగుతుంది అని తెలియచేసారు. జాతీయ శారీరక వైకల్య నిర్వహణ సంస్థ వారు గత క్యాంపులో గుర్థించిన దివ్యాంగులకు 2024 ఆగష్టు 8వ తేదీన బ్యాట్రీ మూడు చక్రాల సైకిళ్ళు మరియు వీల్ చైర్సను జిల్లా దివ్యాంగుల పునారావాస కేంద్రం, నిర్వహణ సంస్థ అయిన ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ, కాకినాడ సంస్థ ప్రాంగణములో బహూకరించడము జరుగుతుందని ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ ఎస్.పి.రెడ్డి జిల్లా కలెక్టర్‌కి వివరించారు. 2024 ఆగస్టు 2 నుంచి 9వ తేది వరకు భారత ప్రభుత్వ సంస్థ అలిమ్‌కో వారు కాకినాడ జిల్లాలో నిర్వహించే దివ్యాంగుల కృత్రిమ పరికరాల ప్రత్యేక శిభిరాలకు డి.డి.ఆర్.సి. సిబ్బంది కూడా పాల్గొని జిల్లాలో ఉన్న అర్హులైన, అవసరమైన దివ్యాంగులందరికి కృత్రిమ పరికరాలు పొందటానికి సహాకరించాలని అదేవిధముగా జిల్లాలోని దివ్యాంగులందరూ ఈ సద అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అదే విధముగా వికలత్వము, నివారణ పట్ల అవగాహన కార్యక్రామాలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, స్త్రీ శిశు సంక్షేమశాఖ, గవర్నమేంట్ జనరల్ ఆసుపత్రి, కాకినాడ, సాంఘిక సంక్షేమ శాఖల సన్వయంతో నిర్వహించాలని దానికి అవసరమైన ప్రత్యేక ప్రణాళికను రూపొందించాలని ఆయన సూచించారు. అదేవిధముగా జిల్లా స్థాయిలో ప్రభుత్వము తరుపున దివ్యాంగుల పునరావాస కేంద్రం నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి సీఎస్ఆర్ నిధులతో అవసరమైన వనరులను సమకూర్చుకోవాలని తెలియచేసారు. అనంతరము జిల్లా అధికారులను వారి సలహలు, సూచనలను అడిగి వాటిని రాబోయే ప్రణాళికలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజలకు దివ్యాంగుల హక్కులపై, పథకాలపై, సరైన అవగాహన కల్పించి ప్రతిఒక్కరిని భాగస్వామ్యము చెయ్యాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ కె.శ్రీరమణి, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ డీ.వీ.రమణమూర్తి, కాకినాడ జిల్లా పునారావాస కార్యక్రమము యొక్క జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ సబ్యులు, ఇతర అధికారులు, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక తెలుగు కవి గుర్రం జాషువా

### – బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో గుర్రం జాషువా వర్ధంతి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆధునిక తెలుగు కవి గుర్రం జాషువా సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసిన గుర్రం జాషువా ఆధునిక తెలుగు కవులలో ఒకరిగా గుర్తింపు పొందారని ప్రముఖ సాహిత్యవేత్త డాక్టర్ శిరీష పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో గుర్రం జాషువా వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలి సభ్యునిగా సేవలు అందించిన జాషువా కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై తిరుగుబడ్డారని అన్నారు. పద్మభూషణ్, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలను అందుకున్న జాషువా 1971 జూలై 24న గుంటూరులో కాలం చేశారని శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిదీ

**అమలాపురం, మేజర్ న్యూస్ :** పచ్చదనమే ప్రగతికి పునాదని పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని పచ్చదనాన్ని ప్రకృతిని కాపాడుకోవచ్చనని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి పేర్కొన్నారు. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ గా బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించిన టి.నిషాంతి పర్యావరణ పరిరక్షణ పచ్చదనంలో భాగంగా తమ వంతు సామాజిక బాధ్యతగా స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఫలసాయాన్ని ఇచ్చే కొబ్బరి, జామ, మామిడి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ సమతుల్యతను జీవవైవిద్యాన్ని కాపాడే దిశగా సామాజిక బాధ్యతను గుర్తేరిగి ఫల సాయాన్ని ఇచ్చే మొక్కలు విరివిగా నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించి పచ్చదనాన్ని పెంపొందించాలని ఆమె పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ప్రాంగణం అంతా పచ్చదనంతో నింపాలని ఆమె సూచించారు. మన చుట్టూ ఉన్న వృక్ష సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యతన్నారు. నేటి ఆధునిక యుగంలో వివిధ రకాల కాలుష్యంతో పర్యావరణం పూర్తిగా కలుషితమైందని దానివల్లనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయన్నారు. కావున ప్రతిఒక్కరు జీవన శైలిలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు బాధ్యత వహించాలన్నారు. కాలుష్య కారకమైన వస్తువుల వినియోగాన్నివిడనాడాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి తీవ్ర అనర్థాలు జరుగుతాయని, జంతువులకు ముప్పు తప్పదని పేర్కొన్నారు. మొక్కలునాటి ప్రకృతిని పరిరక్షించాలని, పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి చెట్లు ప్రధాన ఆధారమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూఅధికారిఎం.వెంకటేశ్వర్లు, అమలా పురం ఆర్డీవో జీ.కేశవర్ధన రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓడిఎఫ్ సర్వే 100 శాతం పూర్తి చేయాలి - ఎంపిడిఓ

**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, సర్వేయర్‌లకు ఓడిఎఫ్ సర్వే పై అవగాహనా సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు స్వచ్ఛ భారత్ నిధులు కేటాయింపు, వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు వంటివాటికి ఆధారంగా తీసుకునే సమాచార సేకరణ నిమిత్తం రాష్ట్ర పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకు గ్రామాల్లో ఓ డి ఎఫ్ సర్వే వచ్చే సోమవారంలోపు 100 శాతం పూర్తి చేయాలని కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, సర్వేయర్ లను ఆదేశించారు. 12,000 గృహాల సర్వేకు గాను ఇప్పటికీ కేవలం 4,000 గృహాల సర్వే పూర్తి చేశారని మిగిలిన 8,000 గృహాల సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, తహశీల్దర్ సునీల్ కుమార్, ఈఓఆర్డీ ఎన్.వి. సత్యనారాయణ, గ్రామీణ నీటి సరఫరా ఏఈ స్వామి, ఆర్ఐ దుర్గా శ్రీను, కార్యదర్శులు రాజ్ మోహన్, సత్యనారయణ, శ్రీనివాస్, రామచంద్రమూర్తి, ఇంజనీ రింగ్ అసిస్టెంట్స్, సర్వేయర్‌లు, పంచాయతీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

## కె.గణేష్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు కె.గణేష్ సిద్ధాంత వ్యాసం "ఏన్ ఆప్టిమల్ అప్రోచ్ ఫర్ మామోగ్రామ్ సెగ్మంటేషన్ అండ్ క్లాసిఫికేషన్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. కె.గణేష్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.బి.ప్రభాకరరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.



## నేడే శ్రీజయతీర్థ ఆరాధన

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ మధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో గురువారం (25) ఉత్తరాధిమఠపూర్వ యతివరేణ్యులు శ్రీజయతీర్థుల (టీకాచార్యులు) ఆరాధన సందర్భంగా విశేషకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటి కార్యదర్శి కోపల్లె శేషగిరిరావు తెలిపారు. గురువారం ఉదయం 8గంటల నుండిటీకాచార్యుల మృత్తికా బ్రందావనానికి పంచామృతాభిషేకాలు, పుష్పాలం కరణ, హరివాయుస్తుతి పారాయణ మాధ్వపురోహితులు యాతగిరి మద్వేష్ చేజరుగుతుందన్నారు. అనంతరం 11గంటల నుండి రామారావు పేటలో నున్న మధ్వసభ ప్రాంగణంలో టీకాచార్యుల మహిమల పైచిల్లరిగ హనుమంతాచార్,డా॥యాతగిరిపరశురామ్‌లుప్రసంస్తారు. అనంతరం12:30 గంటలకు అలంకార బ్రాహ్మణ సేవ, తీర్థప్రసాదంలు వుంటుందన్నారు. మాధ్వగ్రుహస్తులందరూ పాల్గొని గురువుల అనుగ్రహాన్ని పొందాల్సిందిగా కోరారు.

# బేటీ బచావో, బేటీ పడావో పథక లక్ష్యాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలి

- లింగ వివక్షతకు తావు లేకుండా పౌరులకు అవగాహన కల్పిద్దాం
- ఆడపిల్లను రక్షించండం, చదివించడం, వారి సంక్షేమమే బేటీ బచావో, బేటీ పఢావో పథకం ముఖ్య లక్ష్యం
- బాల్యవివాహాలు నియంత్రణ పై పూర్తిస్థాయిలో ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** లింగ వివక్ష లేని సమాజం, మహిళా సాధికారతదిశగా భారతప్రభుత్వం బేటీబచావో, బేటీ పఢావో పథకాన్ని ప్రవేశపెట్టిందనిజిల్లాకలెక్టర్ పి.ప్రశాంతిపేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలో బేటీ బచావో,బేటీ పఢావో, బాల్యవివాహాలు నియంత్రణ, తల్లి బిడ్డల సంరక్షణ వంటి కార్యక్రమాలు అమలపై కలెక్టర్ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి సమీక్షిస్తూ , మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు ఆడపిల్ల రక్షణ , ఆడపిల్లలను చదివించడం, లింగ పక్షపాతానికి వ్యతిరేకంగా ప్రజలకి అవగాహన కల్పించడం, బాలికల సంక్షేమ సేవల సామర్థ్యాన్ని మెరుగు పరిచే విధంగా పథకం యొక్క లక్ష్యాన్ని ప్రజలకు తీసుకువెళ్లాలన్నారు.జిల్లాలోప్రజలందరికీ అవగాహన కల్పించే విధంగా బేటీబచావో,బేటీపఢావో,బాల్యవివాహాలు నియంత్రణ, తల్లి బిడ్డల సంరక్షణ అంశాలపై ప్రతి గ్రామంలో వర్క్ షాప్ లను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో బేటి బచావో బేటి బడావో, బాల్య వివాహాలు నియంత్రణపై పాఠశాలల్లో, కమ్యూనిటీ సెంటర్స్ వంటి జన సమూహం గల ప్రాంతాల్లోఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసిప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు జరిగే సమాచారం క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి తెలుసుకునే అవకాశం ఉందని, సామాజిక బాధ్యతతో అటువంటి వాటిని బహిర్గతం చెసేలా ప్రతీ ఒక్కరికీ అవగాహనా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విస్తృత ప్రచారంలో భాగంగా టేబుల్ స్టాంప్స్, పోస్టర్స్, కరపత్రాలు, వార్త పత్రికలు, సోషల్ మీడియా వంటి వివిధ మాధ్యమాలు ద్వారా ప్రచారం చేసే విధంగా చర్య చేపట్టాలన్నారు. గృహహింసకేసు సంబంధించి వెంటనే ఎఫ్ఐఆర్‌ఫైల్‌చేసేవిధంగా చర్యలు తీసుకోనున్నట్లు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మండల కేంద్రాల్లో తాహసిల్దార్లు, ఏఎన్ఎం,ఆశ వర్కర్లు, మహిళా పోలీస్, గ్రామస్థాయి సిబ్బందితో మహిళల, బాలికల రక్షణ, హక్కులకు చెందిన చట్టంపై అవగాహన కల్పించే విధంగాసమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.

విస్తృత ప్రచారంలో భాగంగా సెమినార్స్, వర్క్ షాప్స్, ఎగ్జిబిషన్స్, ర్యాలీలు, వక్తలు ప్రసంగాలు, ఇతర శాఖల సమన్వయంతో దేవాలయాలు, చర్చి ప్రదేశాల్లో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. ప్రదర్శనలు ద్వారా ప్రజలకు ఆ పథకం ద్వారా సాధించిన విజయగాథలను తెలియజేసే విధంగా ప్రచార కార్యక్రమాలు ఉండాలన్నారు. జిల్లాలో 1556 అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్న నెలసరి పనితీరుపై సమీక్షలుపక్కగా నిర్వహించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ¬ఖా పరంగా నిర్వహిస్తున్న వివిధ పథకాలకు సంబంధించిన కార్యక్రమాలను క్యాలెండర్ రూపంలో ముందస్తుగానే నిర్ణయించి ఆయా తేదీల్లో అవగాహన సమావేశాలను నిర్వహించాలన్నారు. అంగన్వాడి, మండల కార్యాలయ కేంద్రాల్లో గల కాలి స్థలాల్లో న్యూట్రిషన్ గార్డెన్స్ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.విజయ కుమారి, సిడిపిఓలు, సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ డి4 సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 26వ తేదీ శుక్రవారం కాకినాడ డి4 సెక్షన్ పరిధిలోని ఉదయం 08.30 నుండి మధ్యాహ్నం 02:00 వరకు వార్షిక మరమత్తుల నిమిత్తము 33/ సర్పవరం విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని 11కెవి ఆశ్రమం స్కూల్ ఫీడర్‌పై గల రమణయ్యపేట ఏరియా పరిధిలోని ఇందిరా కాలనీ, సర్పవరం జంక్షన్, ఎపిఐఐసి కాలనీ, ఎస్ఆర్ఎంటి మాల్ ఏరియా, పోలీస్ స్టేషన్ ఆపోజిట్ ఏరియా, ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, స్పెన్సర్ ఏరియా, శ్రీనివాస బ్యాంకు కాలనీ, వేగుళ్ళ పాపయ్య వీధి, రాజేంద్రనగర్,లలితానగర్ బ్యాంకు కాలనీ,ఎస్.బి.హెచ్. కాలనీ, బాలాజి నగర్ మరియు ఎస్బీఐ ఆఫీసర్స్ కాలనీ ఏరియాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయము కలుగునని కావున విద్యుత్ వినియోగదారులు, ఈ అసౌకైర్యము గమనించి డిపార్ట్‌మెంట్ వారికి సహకరించవలసినదిగా కాకినాడ విద్యుత్ శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజినీరు జి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

### నరసాపురం ఎంపిడిఓ వెంకటరమణ మృతిపై సంతాపం

**అల్లవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పంచాయతీరాజ్ గెజిటెడ్ అధికారుల సంఘం పిలుపు మేరకు బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది నరసాపురం ఎంపిడిఓ మండవ వెంకటరమణకు నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని 2 నిమిషాలు మౌనం పాటించారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ వినతి పత్రం రాష్ట్ర సంఘంకు పంపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏఓ బి.లక్ష్మణ రావు, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది సుబ్బలక్ష్మి, ప్రశాంత్, ఉపాధి హామీ పథకం సిబ్బంది అనిల్, నాగేశ్వరరావు, లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మమ్మురంగా పారిశుధ్య పనులు

**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక పంచాయితీలో పారిశుద్ధ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి పద్మావతి ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గోదావరీ వరదలు దృష్ట్యా, వాతావరణ మార్పులు, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం క్షీణించి, దోమలు విజృంభించి సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని, ముందస్తు చర్యల్లో భాగంగా మురుగు నీటి కాలువలను, ప్రధాన వీధులను శుభ్ర పరిచారు. గ్రామంలో కాలువలు శుభ్రపరిచిన అనంతరం కాలువలలో, నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లి దోమలు వ్యాప్తి చెందకుండా అరికట్టుతున్నారు. అనంతరం ప్రధాన వీధులలో హైపో ద్రావణాన్ని పిచికారి చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి లు మాట్లాడుతూ ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం అందజేసిన తడి చెత్త మరియు పొడి చెత్త డస్ట్ బిన్ లను వాడి పర్యావరణం కలుషితం కాకుండా ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### గుండాల గ్రామానికి పరిహారం ఇవ్వాలి - గ్రామస్తులు

**ఎటపాక,మేజర్‌న్యూస్ :** గుండాల గ్రామానికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని గుండాల గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గోదావరి వరదల సమయంలోగుండాల గ్రామానికి ఎటువంటి రవాణా సౌకర్యాలు ఉండవని, గోదావరి 35 అడుగులు వరకు రాగానే గుండాల గ్రామం చుట్టూ వరద నీరు ఉంటుందని, ఒక దీవి లాగా ఉంటుందని, ఎటూ వెళ్లలేని పరిస్థితి మా గ్రామానిది అని, నాటు పడవలతో సహాయంతో వేరే గ్రామానికి వెళ్లే స్థితి గుండాల గ్రామానిది అని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన మా పరిస్థితి మారడం లేదు అని, 2022 సంవత్సరంలో వచ్చిన గోదావరికి సుమారు 275మంది వరదకు చిక్కుకు పొయ్యారని, ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయాని, గత ప్రభుత్వం మా గ్రామాన్ని ఆదుకోలేదు అని, కనీసం పూర్తి స్థాయిలో నష్ట పరిహారం చెల్లించలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మా గ్రామానికి నష్ట పరిహారంతోపాటు పునరావాసం కల్పించాలని, గుండాలలో ఎక్కువ శాతం నిరుపేద కుటుంబాలు ఉన్నాయని,కావున గుండాల గ్రామాని పోలవరం ముంపు గ్రామంగా గుర్తించిఆర్&ఆర్‌ప్యాకేజి, భూప్యాకేజి ఇవ్వాలని గుండాల గ్రామస్తులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను పత్రికాముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో యడ్ల రామ్ సతీష్, రాసాల ప్రతాప్,యడ్లబాలాజీ,గోడపర్తిదశరథ రామయ్య, దుద్దుకూరి జ్యోతిబాసు,చంద్రశేఖర్,గుండాల గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌హెచ్‌పీ సచివాలయం ఏఎన్ఎంలకు హెచ్‌బీపై శిక్షణ

**కూనవరం, మేజరీ న్యూస్ :** చింతూరు డిప్యూటీ డీ ఎంఅండ్ హెచ్ వో డా.పుల్లయ్య ఆదేశాల మేరకు కూనవరం, వరరామచంద్రాపురం మండలాల్లో పని చేస్తున్న ఎంఎల్ హెచ్ పీ సచివాలయం ఏఎన్ఎంలకు మంగళవారం నాడు కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు శిక్షణ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌బీ శాతం తెలుసుకునే అంశాలపై ప్రతీ ఒక్కరికీ ట్రైనర్లు అవగాహన కల్పంచారు. ఈకార్యక్రమంలో కూనవరం సీహెచ్ సీ సూపరింటెండెంట్ డా కె.మహేష్ బాబు ట్రైనర్‌లు పాల్గొన్నారు.

### నిండు గోదావరిలో మంచినీరు సరఫరా చేసిన కూనవరం సర్పంచ్, అధికారులు

**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం గ్రామపంచాయతీ పరిధిలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నిండు గోదావరిలోనూ మంచినీరు సరఫరా చేసి ప్రజలమండలంపొందిన కూనవరం గ్రామపంచాయతీ సెక్రటరీ సురేష్ మరియు సిబ్బంది గ్రామపంచాయతీ సర్పంచ్ హేమంత్ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**కూనవరం,మేజర్‌న్యూస్ :** మండలం వరద బాధితులను పరామర్శించుటకు జిల్లాకలెక్టర్ బుధవారంఈప్రాంతంలో పర్యటించారు. వరద బాధితులకు ఇవ్వవలసిన నిత్యవసర వస్తువులను అందే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కూనవరం నాయకులు ప్రజలు తమ గోడును జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 30 నిమిషాల పైగా ప్రజల బాధలను తెలుసుకొన్నారు దోమతెరలు కావాలని కలెక్టర్ దృష్టికి కూనవరం టిడిపి నాయకులు చలకాలి ఉమామహేశ్వరరావు కూనవరం గ్రామ సర్పంచ్చ్ హేమంత్ గడ్డిపాటి ప్రసాద్ హెచ్ రాము నాలుగు మండలాల్లోనే వరద బాధితుల సమస్యల గురించి చెప్పడం జరిగి ంది.సానుకూల దృక్పథంతో కలెక్టర్ గారు స్పందించి వరదల తగ్గు ముఖం పట్టేంతవరకు ఈ నెల రోజులు కూడా ఇక్కడే ఉండి ఎటువంటి సమస్య లేకుండా వరద బాధితులకి అండగా ఉంటానని చెప్పటం విశేషం.

## జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి.నిషాంతి

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతనంగా ఏర్పడిన తరువాత మూడవ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా టి.నిషాంతి బుధవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా జాయింట్ కలెక్టర్ చాంబర్ నందు కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించారు. తొలుత వేద పండితులు పూర్ణకుంభంతో జెసి టి.నిషాంతికి స్వాగతం పలికిన పిదప వేద పండితుల వేద మంత్రోచ్ఛారణ నడుమ పూజాది కార్యక్రమాలు నిర్వహించిఆమెకు ఆశీర్వచనాలు పలికారు. తమిళనాడుకు చెందిన టి.నిషాంతి 2017 ఐఏఎస్ బ్యాచ్‌కు చెంది ఆంధ్రప్రదేశ్ కేడర్‌లో తొలుత ప్రకాశం జిల్లాలో సహాయ కలెక్టర్ గా శిక్షణ పొందారు. తదుపరి పెనుగొండ సబ్ కలెక్టర్ గా పని చేశారు. అదేవిధంగా అనంతపురం జిల్లాలో గృహ నిర్మాణ సంస్థ జాయింట్ కలెక్టర్ గా పనిచేశారు. నంద్యాల జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. అమరావతిలోని రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ కార్యాలయంలో జాయింట్ సెక్రటరీగా పనిచేస్తూ బదిలీపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా నియమింపబడ్డారు. ఉత్తమ అధికారిగా కూడా టి నిషాంతి పేరు ప్రఖ్యాతులు గడించారు. తొలుత స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి ఎస్.సుధా సాగర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.లక్ష్మీనారాయణ తదితరులు ఆమెకు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## రిజిస్ట్రేషన్ శాఖ అలసత్వం

- 4 నెలలుగా నిలిచిన రిజిస్ట్రేషన్‌లు - మెర్లపాలెం భూ యజమానుల ఇక్కట్లు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల అలసత్వంతో భూముల రిజిస్ట్రేషన్ లు నిలిచిపోయి మెర్లపాలెం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు నెలలుగా మెర్లపాలెం రెవిన్యూ భూముల్లో క్రయవిక్రయలు నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. సమగ్ర భూ సర్వే పేరుతో రిజిస్ట్రేషన్ శాఖ మెర్లపాలెం రెవిన్యూ భూముల క్రయవిక్రయాలను ఏప్రిల్ నెలలో నిలిపివేసింది. అనంతరం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల మధ్య సమన్వయం లోపించడంతో ఇప్పటి వరకు భూ రికార్డులు అప్డెట్ చేయకపోవడంతోనే ఈ సమస్య ఏర్పడింది అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం సమగ్ర భూ సర్వే అనంతరం రెవిన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సమన్వయంతో గ్రామాల వారీగా సర్వేచేసిన భూమి వివరాలను అప్లోడ్ చేయవలసి వుంది. కానీ అందుకు విరుద్ధంగా రెండు శాఖల మధ్య సమన్వయం లేక గ్రామంలో రిజిస్ట్రేషన్ లు నిలిచిపోయాయి. దీంతో గ్రామానికి చెందిన భూముల క్రయ విక్రయాలు నిలిచిపోవడంపై గ్రామస్తులు జిల్లా రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా ఇటీవల రెవిన్యూ శాఖ మెర్లపాలెం గ్రామానికి చెందిన భూమి రికార్డులను అప్లోడ్ చేసింది. అయితే రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు సమగ్ర సర్వే భూ వివరాలు అప్లోడ్ చేయక పోవడంతో మండల రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్‌లక్రయవిక్రయాలునిలిచిపోయాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ రావులపాలెం మండల రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ గురించి ఆరా తీసి కాళ్ళు అరిగేలా తిరిగి రావడంతమవంతుగా మారిందని గ్రామస్తులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులుమెర్లపాలెం భూముల క్రయవిక్రయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించి భూములు రిజిస్ట్రేషన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## యునివర్సిటీ అభివృద్ధికి కృషి చేయండి

- యూనివర్సిటీలో అబ్కారీ శాఖ ప్రాంతీయ ప్రయోగశాలను తక్షణమే తొలగించాలి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ కాకినాడ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ గా నియమితులైన ప్రో కె.వి.ఎస్.జి మురళీకృష్ణకి ముందుగా ఎస్ఎఫ్ఐ జిల్లా బృందం పూలమొక్క ఇచ్చి అభినందనలు తెలియజేశారు. యూనివర్సిటీని విధాల అభివృద్ధి చేయాలని కోరారు. విద్యార్థుల సమ్యసలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన అబ్కారీ శాఖ ప్రాంతీయ ప్రయోగశాలను తక్షణమే తరలించాలని కోరుతూ వైస్ ఛాన్సలర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు పి.వరహలు, ఎమ్.గంగా సూరిబాబు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన టెక్నికల్ యూనివర్సిటీలో కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ ప్రధానమైనదని, అటువంటి మన యూనివర్సిటీలో విద్యార్థులు ఉంటున్నటువంటి ఎంటెక్ హాస్టల్లో కింద అంతస్తులో అబ్కారీ శాఖ ప్రాంతీయ ప్రయోగశాలను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే యూనివర్సిటీలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని రూముల వలన ఇబ్బందులు పడడం జరుగుతుందని, నూతన భవనాలు ఇంకా పూర్తి కాకపోవడంతో ఉన్న హాస్టల్‌ను అబ్కారీ శాఖకు ఇవ్వడం వలన విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూనివర్సిటీలో మేధావులను తయారు చేసే విధంగా ఉండాల్సిన చోట మద్యానికి సంబంధించిన ప్రయోగశాల ఏర్పాటు చేయడం మంచిది కాదని, కావున తక్షణమే విశ్వవిద్యాలయంలో ఉన్న అబ్కారి శాఖ ప్రాంతీయ ప్రయోగశాలను తక్షణమే తరలించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు.

## అమీనాబాద్‌లో 86 మందికి వైద్య పరీక్షలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని అమీనాబాద్ గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు. జడ్డంగి వైద్యాధికారి నాగార్జున86 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ నాగార్జున అన్నారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలన్నారు. ఎవరికైనా ఆరోగ్య విషయంలో తేడా అనిపిస్తే వెంటనే హాస్పిటల్కు రావాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకుముంపు మండలాల్లో 104 వైద్య సేవలు అందించడంలో భాగంగా ఈనెల 31 వరకు ఈ ప్రాంతంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు ఉండవని 104 డీఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఎం ఎల్ హెచ్ పి కుమారి, ఏఎన్ఎం మల్లీశ్వరి, హెచ్ వి చిన్నయ్యమ్మ, 104 డీఈఓ శ్రీనివాస్, పైలెట్ కనకరాజు, ఆశా వర్కర్లు వైద్య సేవలు అందించారు.

## కలెక్టర్ ఆదేశాలతో కానూరులో ముమ్మరంగా డ్రైనేజ్ పనులు

**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు గ్రామంలో మునిగిన పంట పొలాలను పరిశీలించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాలతో కానూరు గ్రామంలో వర్షాలకు ముంపుకు గురైన పంట పొలాల్లో నీటిని మళ్లించే చింతలకోడె డ్రైను దొరయ్య కాలువ లను జెసిబి ల ఇతర పనిముట్ల సాయంతో తవ్వకం పనులు శుభ్రం చేసే పనులు చేపట్టారు.

జూలై 24వ తేదీ బుధవారం పెరవలి ఎంపీడీవో కే హిమామహేశ్వరి కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణచందులు ఈ పనులు దగ్గరుండి పర్యవేక్షించారు పెరవలి మండల ఇరిగేషన్, డ్రయిన్స్, ఆర్ అండ్ బి అధికారులు సమిష్టి కృషితో ఈ పనులు చేపట్టారు. ఈ పనులు పూర్తయితే వేగంగా నీరు బయటకు పోతుందని తద్వారా ముంపునుండి పొలాల్లో బయటపడతాయని అధికారులు చెబుతున్నారు.

## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** రమణయ్యపేట శ్రీ కన్వెన్షన్ నందు ది ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కాకినాడ రూరల్ రి.331/2015 నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా యువ నాయకులు పంతం సందీప్ హాజరై ఫోటోగ్రాఫర్లకు కమ్యూనిటీ హాల్ నిర్మించుకొనుటకుతగుస్థలము కేటాయించడానికి కృషి చేయగలనని తెలియజేశారు. తరువాత జిల్లా తోట సూర్య సుబ్బారావుచే కాకినాడ రూరల్ నూతన గౌరవ అధ్యక్షులుగా కే.జే.యెన్. శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులుపి.సూర్య ప్రకాష్‌రావు, తుమ్మలపల్లి వీర్రాజు, అధ్యక్షులు కర్రినాగేశ్వరరావు,ఉపాధ్యక్షులుశ్రీనివాసబాబు, కార్యదర్శి సిహెచ్ రవికుమార్, ఉప కార్యదర్శి బి.అనిల్ కుమార్, కోశాధికారి పి.సత్యనారాయణమూర్తి, కార్యనిర్వహణ కార్యదర్శి పి.లోవరాజు లచే పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పి.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ కమురు, కాకినాడ జోన్ ఇన్చార్జ్ ఎస్.గౌరీ శంకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.మనోహర్, కే.కుమారస్వామి, ఎం.రమేష్, ఈ.కళ్యాణరావు, ఎన్.బాబురావు,కట్టాశ్రీనివాసరావు, పి.నాగేశ్వర రావు (నాగు), కట్టా రవి, బొమ్మన వీరభద్రరావు, డి.న్యూటన్, ఎం.ఎస్.రాజు, రషీద్ అక్బర్, మంజునాథ్, కరుణాకర్, గోపాల్ రాజు, గంగాధర్, కే.వి.వి. రమణ, సిహెచ్ వీరబాబు, సోడగం శ్రీను,పి.మురళి, లావణ్య ప్రకాష్, ఎం.రవీంద్ర, వి.రత్న రాజ్, సింహాచలం, కలర్ ల్యాబ్ అధినేతలు, ఫోటో స్టోర్స్ అధినేతలు, భారీ సంఖ్యలో ఫోటో వీడియోగ్రాఫర్ లు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మకు సారె

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** విజయవాడలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి అంబాజీపేట భవాని సేవా సమితి ఆధ్వర్యంలో ఆషాడ మాసం సారెను బుధవారం తీసుకుని వెళ్లారు. గురు భవానీలు దంగేటి మల్లేశ్వరి సాయిబాబు దంపతులు, మట్టపర్తి ఏసు, మట్టపర్తి దుర్గాప్రసాద్, కేత దొరలతో పాటు సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి పసుపు కుంకుమ, చలివిడి, 27 రకాల స్వీట్లు, చీరలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, పాడి పంటలు వృద్ధి చెందాలని, అమ్మవారి ఆశీర్వచనాలు అందరిపై ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కట్ట కట్టప్ప, కడగ సుబ్రహ్మణ్యం కడలి సుబ్రహ్మణ్యం, పాటి శేఖర్, కాంద్రేగుల వెంకటేశ్వరరావు, పితాని శ్రీనివాసరావు, పెచ్చెట్టి సుబ్రహ్మణ్యం, మట్టపర్తి మధు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య దేవుని దర్శించుకున్న కాకినాడ కలెక్టర్ దంపతులు

**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం పుణ్యక్షేత్రమైన వీర వెంకట సత్యనారాయణస్వామి దర్శనార్థం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ దంపతులు శ్రీ సత్యదేవుని సన్నిధికి విచ్చేశారు. ఆయనకు దేవస్థానం డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ దంపతులు శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ డిసి రమేష్ బాబు శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై కిషోర్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల వికాశ గ్రామాలు స్థాపించాలి

**సామర్లకోట,మేజర్న్యూస్ :** జిల్లాలో బాలల వికాశ గ్రామాలను స్థాపించాలని విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ జె వేణుగోపాల్, ఫ్యాకల్టీలు పిలుపునిచ్చారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు సంబంధించిన సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రంలో జరుగుతున్న 11 జిల్లాలకు చెందిన డిఎల్ఎంటిల శిక్షణలో భాగంగా రెండవ బ్యాచ్‌కు రెండవ రోజు శిక్షణ కొనసాగింది. ఇందులో భాగంగా ఆరోగ్యం, విద్య రంగాలను, సుస్థిరాభివృద్ధి సాధనలోని బాలల వికాస గ్రామం కొరకుఎలావినియోగించుకోవాలోశిక్షణ అందించా రు. దీనిలో మొత్తం 11జిల్లాలకు చెందిన మెడికల్, ఐసిడిఎస్, పంచాయతీ రాజ్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ శిక్షణలో విస్తరణ శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ జె వేణు గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, చీఫ్ ఇన్ స్ట్రక్టర్ శ్రీదేవి, ఫ్యాకల్టీ సభ్యులు శ్రీనివాసరావు, నీహారిక,ప్రసాద్,వెంకటేశ్వర్లు,పద్మజ, ఆంజనేయులు, చక్రపాణి తదితరులు పాల్గొని శిక్షణ నిచ్చారు.

## వరద బాధితులను కలిసి యోగక్షేమాలు తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు

**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం బోడసుకుర్రు పంచాయితీ ఏరియా నందు వరద ముంపుకు గురైన ఇల్లను పరిశీలించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ సహాయ సహకారాలు పూర్తిగా అందుతున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు సంతృప్తి వ్యక్తపరిచారు. ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగే తెలుసుకోవడం జరిగింది. నీట మునిగిన ఇల్లును పడవ మీద వెళ్లి సందర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబుతోపాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, మండల బిజెపి అధ్యక్షుడు సుంకర సాయి, అమలాపురం అసెంబ్లీ కో కన్వీనర్ అడపా శ్రీను, బిజెపి మత్స్యకర్షణ నాయకులు పి.పరమేశ్వరరావు, గ్రామ ప్రజలు, సర్పంచ్ రొక్కాల నాగేశ్వరరావు, సొంత శ్రీను, చింతా బాజీ, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# వరదలో విద్యుత్ వెలుగులు

**ఎటపాక, మేజర్ న్యూస్ :** మనం మన ఇంట్లో కరెంట్ పోతే విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి కరెంట్ ఎప్పుడు వస్తుంది అని అడుగుతాం. కానీ వర్షం పడినా, వరదలు వచ్చినా, గాలితో కూడిన తుఫాను వచ్చినా మనకు అంటే మన గ్రామాలలో వెలుగులు నింపడానికి వారు అనేక అవస్థలు పడతారు. ఆ వర్షాకాలం వారి బాధలు వర్ణాతీతం. విద్యుత్ శాఖ సిబ్బంది వారి ప్రాణాలను కూడా లెక్క చేయకుండా మనకు కరెంట్ ఇవ్వడానికి చూస్తారు. గోదావరి నది ఉప్పొంగి ఎన్నో గ్రామాలను చీకటి మాయం చేసింది. ఆ గ్రామాలకు విద్యుత్ అందించడం కోసం విద్యుత్ శాఖ అధికారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో గోదావరి వరద కారణంగా ఎన్నో గ్రామాలు చీకటి మాయం అయ్యాయి. ఆ గ్రామాలకు విద్యుత్ ను అందించడానికి వర్షం, బురద, పాము, తెలు, ముళ్ల పొదలు అనేవి చూడకుండా ఎటపాక విద్యుత్ శాఖ అధికారి జెఈ రాజ్ కపూర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది అనేక అవస్థలు పడుతూ ఆ గ్రామాలకు వెలుగులు నింపారు. చీకటిలో వున్న గ్రామాల్లో వెలుగులు నింపిన విద్యుత్ శాఖ సిబ్బందికి ఆ గ్రామల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు

**- వల్లభనేని చందు హర్షం**

**ఎటపాక, మేజర్ న్యూస్ :** అన్ని ప్రాంతాల, అన్ని రంగాల అభివృద్ధికి కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలతో కేంద్ర బడ్జెట్లో రాష్ట్రంకు నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు హర్షం వ్యక్తం చేశారు. రంపచోడవరం పోలవరం నియోజకవర్గంలో ఉన్న పోలవరం ప్రాజెక్టుకు కూడా నిధులు కేటాయించడంతో త్వరితగతిన ప్రాజెక్ట్ అలాగే నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్‌ల నాయకత్వంలో రంపచో డవరం నియోజకవర్గం సర్వదాభివృద్ధి జరుగుతుందని ఒక ప్రకటనలో వ్యక్తం చేశారు.

## తీపర్రు గ్రంథాలయంలో అయ్యంకి జన్మదిన వేడుకలు

**పెరవలి, మేజర్ న్యూస్ :** తీపర్రు శాఖా గ్రంథాలయంలో జూలై 24వ తేదీ బుధవారం గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్యగారి 134వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమంలో భాగంగా ముందుగా అయ్యంకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠకులు విద్యార్థిని విద్యార్థులు గ్రంథ పాలకురాలు శ్రీమతి సిహెచ్ వెంకట జయలక్ష్మి పాల్గొనడం జరిగినది.

# విదేశీ ఫీడ్ దిగుమతి పన్ను రాయితీ తగ్గింపుపై హర్షం

**- రాష్ట్ర ఆక్వారైతు నాయకులు త్సవటపల్లి**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం విదేశాల నుండి దిగుమతి అయ్యే ఫీడ్‌పై విధించే విదేశీ సుంకాన్ని 15శాతం నుండి 5 శాతానికి తగ్గించడం వల్ల రైతాంగానికి ఎంతో మేలు జరిగి ప్రధాని నరేంద్ర మోదీని రైతులు కొనియాడుతుంటే ఆంధ్రప్రదేశ్ లోని ఫీడ్ మిల్లర్ల అసోసియేషన్ గతంలో పెంచిన ధరలను కొనసాగిస్తూ ఆక్వా రైతాంగాన్ని నిలువునా మోసం చేస్తోందని రాష్ట్రఆక్వా ఫెడరేషన్ గౌరవ సలహాదారు త్సవటపల్లి నాగభూషణం ఆందోళన వ్యక్తం చేశారు

విదేశాలకు చెందిన యూఎన్ఐకి చెందిన విదేశీ కంపెనీలు రొయ్యల ఫీడ్ గతంలో ఉన్న 15 శాతం ఫీడ్ ధరలను 5 శాతానికి తగ్గించాయని దానివల్ల రైతులకు ఎంతో మేలు జరిగి ఫీడ్ ధరలు కెజికి 20 రూపాయల వరకూ ధరలు తగ్గుతాయని ఆశిస్తుంటే ఫీడ్ మిల్లర్లు అసోసియేషన్ చేస్తున్న మోసం వల్ల అసలే అనేక నష్టాలకోర్చి వెంటిలేటర్‌పై ఉన్న ఆక్వా రంగం కుదేలయిందని నాగభూషణం ఆవేదన చెందారు. విదేశాల్లో 15 నుండి 5 శాతానికి ఫీడ్ ధరల తగ్గిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఫీడ్ మిల్లర్లు సిండికేట్‌గా మారి పాత ధరలను కొనసాగించడం దారుణమన్నారు.

ఫీడ్‌లో కలిపే ఇతర పదార్థాల ధరలు సోయా తదితర ధరలు తక్కువగా ఉన్నాయని, అందువల్ల ధరలు తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఆక్వా సాగులో 70 శాతం ఉండగా 60 శాతం ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయ గోదావరి కృష్ణా జిల్లాల్లో సాగవుతోందని నాగభూషణం స్పష్టం చేశారు. కొన్ని లక్షల మంది రైతులు రైతేతరులు ఆక్వా రంగంపై ఆధారపడి ఉన్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రమాద పరిస్థితిలో వున్న ఆక్వా రంగాన్ని కాపాడలని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఈ రంగంపై దృష్టి పెట్టి ఫీడ్ మిల్లర్లు అసోసియేషన్‌తో మాట్లాడి ఫీడ్‌ధరలు తగ్గించేలా కృషి చేసి ఆక్వా రంగాన్ని బ్రతికించాలని నాగభూషణం డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో కష్టాల్లో ఉన్న ఆక్వా రంగాన్ని కాపాడేందుకు ఫీడ్ మిల్లర్లు పెంచిన అధిక ధరలను నియంత్రించి రైతాంగానికి రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని నాగభూషణం కోరారు.

# చంద్రబాబు సమర్థతతోనే రాష్ట్రానికి నిధులు

**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు కేటాయించడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమర్థతకు నిదర్శనమని కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. వలసపాకలలోని తమ నివాసంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వానికి ఆంధ్ర ప్రజలు అపూర్వ విజయం అందించినందుకు తగిన ఫలితం దక్కిందన్నారు. ప్రజలు ఇచ్చిన విజయాన్ని తమ సొంతం కోసం కాకుండా రాష్ట్ర ప్రజల కోసం ఉపయోగించిన సీఎం చంద్రబాబు నాయుడు కృషి ఫలితాలను ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రజల ఆశలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా నెరవేరుతున్నాయని, కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర పునఃనిర్మాణం కోసం భారీగా నిధులు కేటాయిస్తున్నట్లుగా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం హర్షణీయమని, చంద్రబాబు దూరదృష్టితో ఎన్డీయే భాగస్వామిగా కీలకపాత్ర పోషించడం వల్లే రాష్ట్ర అభివృద్ధికి నిధుల వరద వచ్చిందన్నారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు ను కేంద్రమే పూర్తిచేస్తామని చెప్పడం శుభపరిణామం అన్నారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయింపు చారిత్రాత్మకమని, రాష్ట్ర భవిష్యత్తు ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తుంటారని, మా పార్టీ అధినేత సమర్థతతోనే కేంద్రం ఈ నిధులు ఇచ్చిందన్నారు.

# వైసీపీ పాలనలో అన్నదాతలకు అవస్థలు..

**కొత్తపేట,మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి తీసుకొచ్చిన అస్తవ్యస్త విధానాల వల్ల రైతన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బుధవారం జరిగిన శాసనసభ సమావేశాల్లో కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ప్రస్తావించారు.గత ప్రభుత్వ హయాంలో రైతన్నలకు బకాయి పెట్టిన రూ.1674 కోట్ల రబీ ధాన్యం బకాయిల్లో 1000 కోట్లను కూటమి ప్రభుత్వం రాగానే సమీకరించి రైతన్నలకు విడుదల చేయడాన్ని ప్రశంసించారు.మిగిలిన రూ.674 కోట్లను సైతం అత్యంత శీఘ్రంగా విడుదల చేయాలని కోరారు.రైతులకు ఒక్క కోనసీమ జిల్లాలోనే 154 కోట్లు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయన్నారు.గత వారం రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు వరి నాట్లన్నీ దెబ్బతిన్నాయన్నారు. దీనితో మరొకసారి నాట్లు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ధాన్యం డబ్బుల్ని విడుదల చేయాలని,ఎంత కాలంలో విడుదల చేస్తారో ముందుగా సమాచారం ఇవ్వడం ద్వారా రైతులకు మేలు కలుగుతుందన్నారు.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి గత ప్రభుత్వం తీసుకొచ్చిన అస్తవ్యస్త విధానాలను సరి చేయాల్సిన అవసరం ఉందని బండారు సత్యానందరావు సభ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ క్రాప్,జిపిఎస్ విధానం ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేయడం వలన రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఈ విధానం వల్ల మధ్య దళారులు లబ్ది పొందారని అన్నారు.గత ప్రభుత్వం అమలు చేసిన ర్యాండం విధానం వల్ల రైతులు పడిన ఇబ్బందులను గుర్తించి,ఈ విధానాన్ని పూర్తిగా మార్చి రైతులు దగ్గరలోని రైస్ మిల్లులకు తమ ధాన్యాన్ని అమ్ముకునేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలు అంశాలను శాసన సభ లో ప్రస్తావించి,ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించమని శాసనసభలో కోరారు.

# రాజవొమ్మంగిలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగిలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ జరిగింది. బుధవారం స్థానిక ఎస్సీ కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాలు నందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మోర్త బుజ్జి( అప్పారావు) జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఉన్న ఎస్సీ వర్గీకరణ తీర్పు వెలువడనున్న నేపథ్యంలో పార్టీ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి జిల్లా, మండల కేంద్రాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించడం జరిగిందన్నారు. మండలంలో ఉన్న మాదిగ సామాజిక వర్గం ఒక త్రాటిపై ఉండి హక్కుల సాధన కై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అనాది కాలం నుండి ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తూ సరైన రిజర్వేషన్ పొందక మాదిగ సామాజిక వర్గం విద్యా, ఉపాధి లేకుండా దుర్భర పరిస్థితి అనుభవిస్తున్నాం అన్నారు. ఇప్పటికైనా అందరం కలిసికట్టుగా పనిచేసి మన హక్కులను కాపాడుకోవాలని ప్రభుత్వం ఎస్సీలకు ఏజెన్సీలో గృహాలు మంజూరు చేయాలని, ఆదివాసీలు తో పాటు తమకు సమానమైన రిజర్వేషన్ కల్పించాలని మోర్త బుజ్జి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోర్త బుజ్జి ఆధ్వర్యంలో నిర్వహించినఈ కార్యక్రమంలో అయినవిల్లి తాతారావు, బోడపాటి కామరాజు, గుండేపల్లి జీవరత్నం, అప్పారావు, ఎమ్మార్పీఎస్ యువత, మహిళలు చిన్నారులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సాపురం ఎంపీడీవో వెంకటరమణారావు మృతికి శ్రద్ధాంజలి ఘటించిన పెరవలి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

పెరవలి, మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో మానసిక ఒత్తిడికి గురై బలవన్మరణం పొందిన నరసాపురం ఎంపీడీవో ఎం వెంకటరమణారావు మృతికి సంతాపంగా పెరవలి ఎంపీడీవో కార్యాలయం వద్ద జూలై 24వ తేదీ బుధవారం సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మృతి చెందిన ఎంపీడీవో వెంకటరమణ రావు ఆత్మకు శాంతి కలగాలని వారికి నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే హిమామహేశ్వరి మాట్లాడుతూ సిబ్బంది అందరూ ఈ విషయం నుండి కొంత గుణపాఠం నేర్చుకోవాలని ఎవ్వరు కూడా మానసిక ధైర్యం కోల్పోకుండా విధి నిర్వహణలో మనోధర్యంతో పనిచేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఒక కుటుంబ ఉంటుందని ఆ కుటుంబ పెద్దగా చాలా బాధ్యతలు ఉంటాయని కనుక కుటుంబాన్ని విధి నిర్వహణను సమపాళ్ళుతో చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల పరిషత్ పరిపాలన అధికారి సింగంశెట్టి రమేష్ కార్యాలయసిబ్బంది అరిగెల వేణుగోపాలరావు, కోన వెంకటవేణు, సాయి శ్రీనివాస్, సాయి ప్రభు, తాయారు, ఎనర్జీఎస్ సిబ్బంది నివేదిత ఇంజనీరింగ్ సిబ్బంది అడపా శ్రీనివాస్, మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడు సదాశివ గోపి కుమార్తె జాశ్రిత పుట్టినరోజు సందర్భంగా ముంపు బాధితులకు ఆర్థిక సహాయం

**పెరవలి, మేజర్ న్యూస్ :** కాపవరం జనసైనికుడు పువ్వలసదాశివ గోపి తన కుమార్తె జాశ్రిత (జాబిలమ్మ) పుట్టినరోజు సందర్భంగా జూలై 24వ తేదీ బుధవారం వర్షాలు వరదల వల్ల ముంపుకు గురైన ప్రాంతాల్లోని కుటుంబాలకు ఆర్థిక సహాయం వస్తు సహాయం చేశారు. ఈ సందర్భంగా సదాశివ గోపి మాట్లాడుతూ జనసేన అధినేత రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానిగా ఆయన ఆశయ సాధన కోసం తానీ కార్యక్రమం చేసినట్లు ఆయన తెలియజేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న బారి వర్షాల కారణంగా నిడదవోలు మండలంలో ముంపుకి గురిఅయినరావిమెట్ల, తిమ్మరాజుపాలెం గ్రామాలలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరియు జనసేన రాష్ట్రమంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలకు అనుగుణంగా వరదబాధితులకి ధన సాయం మరియు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసాము అన్నారు.

అదేవిధంగా అనుకోకుండామృతిచెందిన కుటుంబానికి మట్టిఖర్చుల నిమిత్తం డబ్బులు ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో నిడదవోలు టౌన్ ప్రెసిడెంట్ రంగా రమేష్ జిల్లా సంయుక్త కార్యదర్శి సాదవెంకటేష్ నియోజకవర్గ నాయకులు కోలా సీతయ్యనాయుడు ,రంకిరెడ్డి ప్రసాద్,ఇంటి వెంకట్ ,బసవా గణపతి, పంపన నాగప్రసాద్, కండెల్లి ప్రశాంత్ కాపవరం గ్రామ టిడిపి ప్రెసిసెంట్ కారుమూరి శేషబాబు దాసంనాగరాజు దాసం దొరబాబు,పెద్దిశెట్టి భాస్కరరావు,చింతలపూడి ప్రసాద్ ,అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్షాలకు వరదలకు ముంపుకు గురి అయిన బాధితులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరియు ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న పువ్వల జాశ్రీత లు సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు.

# కాకినాడ నగరపాలక సంస్థకు PRAISE అవార్డు

**- మెప్మా సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందనలు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** 2023-24 సంవత్సరము గాను మెప్మా ద్వారా పిఎం స్వనిధి అనే పథకములో వీధి విక్రయదారులకు ఆర్థిక చేకూర్పు మరియు సాధికారతకు మరియు వీది విక్రయదారులకు డిజిటల్ పేమెంట్స్ పై అవగాహన, బ్యాంకుల ద్వారా చిరు వ్యాపారులకు ఋణ సదుపాయము కల్పించి పనితీరు కనబరిచి నందుకు గాను పెర్ఫార్మన్స్ రికగ్నైజేషన్ ఫర్ యాక్సిస్ టు ఫైనాన్షియల్ ఇంక్లూజన్ అండ్ స్ట్రీట్ వండర్స్ ఎంపవర్మెంట్ (PRAISE) అవార్డు దేశంలోఉత్తమ ప్రతిభ కనబరిచిన నగరాల్లో కాకినాడ నగరపాల సంస్థకు కేంద్ర పట్టణాభివృద్ధి మరియు గృహ నిర్మాణశాఖ వారి ద్వారా అందజేయటం జరిగినది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన నగరాల్లో కాకినాడ నగరపాల సంస్థకు మెప్మా ద్వారా ఈఅవార్డు రావడానికి ముఖ్యకారకులైన పథక సంచాలకులు మరియు కాకినాడ మెప్మా సిబ్బందికి బుధవారం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, కాకినాడలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అభినందనలు తెలియజేసారు.

# ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**- రామేశ్వరం ఎంపీటీసీ మద్దూరి సూరిబాబు**

**పెదపూడి, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన అందుతుందని రామేశ్వరం ఎంపీటీసీ మద్దూరి సూరిబాబు అన్నారు. పెదపూడి మండలం రామేశ్వరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మద్దూరి సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులకు విలువలుతో కూడిన విద్యా బుద్ధులతో పాటు క్రమశిక్షణ అలవాటు అయ్యేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొటికలపూడి చినబాబు, గాజుల మణికంఠ, ఎన్డిఎ నాయకులు కోల సత్యనారాయణ, పబ్బినిడి హేమ శంకర్, బిజెపి నాయకులు ఎమ్.శివ గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో 'అయ్యంకి' జయంతి వేడుకలు

**పెద్దాపురం,మేజర్ న్యూస్:** పెద్దాపురం పట్టణంలో గల ప్రధమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణ జయంతి వేడుకలు గ్రంథాల యాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పెద్దాపురం పట్టణ వాస్తవ్యులు చింతా సాంబశివరావు, అయ్యంకి వెంకటరమణ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడుతూ, గ్రంథాలయాల ఉనికికి అయ్యంకి వెంకటరమణ ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. కాటంరాజు, మనోహర్, గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, పాఠకులు, పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఐటిడిఎపిఓ

**కూనవరం,మేజర్న్యూస్ :** వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన ఐటిడిఏ పిఓకావూరుచైతన్యబుధ వారం నాడు విఆర్‌పురం మండలం లో అనారోగ్యంతో రెండు నెలల బేబీతో ఉన్న గిరిజన మహిళలను తన కారులో ఎక్కించుకొని చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించే విధంగా ఆస్పత్రి సూపర్నెంట్ కోటిరెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. గిరిజన మహిళకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించి వరద తగ్గు మొఖం పట్టే అంతవరకు ఆమెను ఆసుపత్రిలో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు.

# డి.ఎస్.పి(ఏ.ఆర్.)ని మర్యాదపూర్వంగా కలిసిన విశ్వ బ్రాహ్మణ నాయకులు

**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్:** తూర్పుగోదావరిజిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ ధవలేశ్వరపు రవిశంకర్ ఆధ్వర్యంలో ఇటీవల తూర్పుగోదావరిజిల్లారాజమహేంద్రవరంలో డి.ఎస్.పి. (ఏఆర్)గా బాధ్యతలు తీసుకున్నటువంటితూరుబాటివెంకట రామకృష్ణ కుమార్‌ని మర్యాదపూర్వకంగావారి కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ పెద్దలతో కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగినది. ఈకార్యక్రమంలో జిల్లావిశ్వబ్రాహ్మణ మహిళ నాయకులు.శ్రీమతి గురజాడ రాజేశ్వరి ,తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ టీచర్‌సెల్ కన్వీనర్‌పాల వలస బాబ్జి మాస్టర్, రాజమండ్రి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులుకొండపల్లి చిన్నారావు, కర్రిరాము,దమరుసింగ్ బ్రహ్మాజీ,ఒంపులు త్రిమూర్తులు,ర్యాలీ రత్న సాయిచరణ్,బాణాల సత్య నారాయణ,నల్లజర్ల నరేష్, పోలవరపు శర్మ గురజాడ ఆకాశ వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**విఆర్‌పురం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ విఆర్‌పురం మండలంజీడిగుప్ప మరియు ములకపల్లి గ్రామాలను కొండగుట్టలలోని పునరావాస కేంద్రాలను సందర్శించి, వరద బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి యొక్క సమస్యలు తెలుసుకుని ఉన్నారు. కొన్ని కుటుంబాలకు స్వయముగా ఉల్లిపాయలు, బంగాళదుంపలు 1 కేజీ చొప్పున, బెండకాయలు ముప్పావు కేజీ మరియు 1 కేజీ మంచి నూనె ప్యాకెట్లు అందజేసి ఉన్నారు. వారు తమకు ఇంకా దోమతెరలు, కిరోసిన్, టార్పాలిన్లు అందజేయాలని కోరి ఉన్నారు. కలెక్టర్ వెంట సూరజ్ గనోరే రంపచోడవరం, ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ రంపచోడవరం, తహసిల్దార్ సీఐ కూనవరం ఎస్సై, జెడ్పీటిసి, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం, వీఆర్వోలు పంచాయతీ సెక్రెటరీ ఇతర అధికారులు పాల్గొని ఉన్నారు.

## మండల విద్యాశాఖాధికారి పాఠశాల పరిశీలన

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పాఠశాల సందర్శనలో భాగంగా బుధవారం సామర్లకోట నందు మునిసిపల్ ప్రాథమిక పాఠశాల కరప ట్యాంక్ ను విద్యాశాఖ అధికారి శివరామకృష్ణయ్య సందర్శించడం జరిగింది. పాఠశాలలో పాఠశాలలో అమలవుతున్న విద్యా ప్రవేశ కార్యక్రమాలను, సంసిద్ధత కార్యక్రమాల అమలను గూర్చి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడిగి తెలుసుకుని విద్య ప్రవేశ కార్యక్రమాలను దీక్ష ఆప్‌లో లాగిన్ అయి ప్రతి ఉపాధ్యాయుడు అప్లోడ్ చేయాలని ప్రధానోపాధ్యాయుల వారికి చెప్పడం జరిగింది. తర్వాత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పఠన నైపుణ్యాలను మరియు రాత నైపుణ్యాలను ప్రతి తరగతికి వెళ్లి పరిశీలించడం జరిగింది.ప్రతి తరగతి విద్యార్థిని,విద్యార్థుల వర్క్ బుక్ కరెక్షన్స్ మరియు టెక్స్ట్ బుక్ కరెక్షన్స్, సిలబస్ పరిశీలించడమైంది. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థి తెలుగు మరియు ఇంగ్లీష్‌లోనీ అంశాలను చదవాలని, రాయాలని దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించడమైనది. విద్యార్థిని విద్యార్థులు అందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండవలెనని తెలియ చేశారు.

# ఏపీకి నిధులు కేటాయింపుపై ఎన్‌డిఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**– పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించడంపై కేంద్రంలోని ఎండీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ అన్నారు. పిఠాపురం స్థానిక రహదారులు భవనంల శాఖ అతిథి గృహంలో బుధవారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు టిడిపి జనసేన బిజెపి కూటమిలో గల ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు అత్యధిక మెజార్టీని అందించారని, గత పది సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యధిక నిధులు కేటాయించడంపట్లసంతోషంవ్యక్తం చేస్తున్నామన్నారు.

సీఎం చంద్రబాబు ఏడు అంశాలపై కేంద్రానికి నివేదించగా ఆరు అంశాలపై నిధులు కేటాయింపు చేశారని అసెంబ్లీలో తెలిపారని అన్నారు.ఆరుఅంశాలలో ముఖ్యంగా అమరావతి అభివృద్ధికి రూ.15వేల

కోట్లు కేటాయించడమే కాకుండా... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధాని అని ముక్తకంఠంతో చెప్పినటువంటి ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ గతంలో రాజధానిగా కర్నూల్, హైదరాబాద్ అన్నారని, గత ప్రభుత్వం మూడు రాజధానుల అంటూ కాలం వెళ్లదీసిందని, అమరావతి ఏకైక రాజధాని అని, అతి త్వరగా మనం నిర్మాణాలు చేపట్టుకోవడం మంచిదన్న విషయాన్ని పవన్‌కళ్యాణ్ వ్యక్తంచేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి అయిన పోలవరాన్ని త్వరితగతిన పూర్తి చేస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆహార భద్రత లభిస్తుందని పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారని, పోలవరం ప్రాముఖ్యత అటువంటిదని తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల కాంట్రాక్టర్ల బిల్లులు ఆగిపోయాయని, ఎటువంటి అభివృద్ధి పనులు చేపడతామన్న కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సూరవరపు సురేష్, పిల్లా శివశంకర్, చెల్లుబోయిన సతీష్, బీసీ నాయకులు బద్రి, జనసేన వీర మహిళలు తోలేటి శిరీష, లక్ష్మి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

**రాజానగరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ కోరారు. మూడవ రోజుఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రఅసెంబ్లీ సమావేశాలు బుధవారం జరిగాయి.

ఈ సందర్భంగా రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తన రెండవ స్పీచ్ మన భారతీయ సంస్కృతి వారసత్వంలో అంతర్భాగమైన దేవాలయాలు వాటి ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ "ప్రముఖ దేవాలయాలను కలుపుతూ ప్రత్యేక ప్యాకెజీ లను తీసుకురావడం ద్వారా టెంపుల్ టూరిజం మరింత మెరుగుపడుతుందని...దీని ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా ఆయా ప్రాంతాల స్థానిక ఉత్పత్తులు మరియు కళలను ప్రోత్సహించడానికి దోహదపడుతుందని...కోరుకొండ మండలంలో గల స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం మరింత అభివృద్ధి చేసి పర్యాటకుల సంఖ్యను పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ని కోరడం జరిగింది.అలాగే 2027 సంవత్సరంలో రానున్న గోదావరి నది పుష్కరాలను పురస్కరించుకుని,నదీపరివాహకప్రాంతాల సుందరీకరణ, భద్రతకు కావాల్సిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన ఆవశ్యకత వుందని ఈ సందర్భంగా తెలియజేసారు.

## ఎంపీడీవో ఆకస్మిత మృతిపై సిఐడి విచారణ నిర్వహించాలి

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** నరసాపురం ఎంపీడీవో వెంకటరమణారావు ఆత్మహత్యకు పాల్పడేలా ప్రేరేపించిన వారిపై సిఐడి విచారణ నిర్వహించాలని పలువురు డిమాండ్ చేశారు. బుధవారం సామర్లకోట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరమణారావు ఆకస్మిక మృతికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి సంతాపం వ్యక్తం చేశారు. దివంగత ఎంపీడీవో రమణారావు చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. సామర్లకోట ఎంపీడీవో శ్యాంసుందర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంఘటన ప్రభుత్వ ఉద్యోగుల మనోధైర్యం పై మాయని మచ్చలా మిగిలిందన్నారు. బోటు కాంట్రాక్టర్ రూ. 54 లక్షల చెల్లించకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైన ఎంపీడీవోను ఆత్మహత్యకు పాల్పడేలా ప్రేరేపించారని తన భార్యకు సందేశంలో చెప్పి జూలై 16న పుట్టినరోజు నాడే తన జీవితాన్ని ముగించుకునేలా చేశారన్నారు. బాధ్యులపై సిఐడి విచారణ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డి కర్రి హరికృష్ణ సత్యారెడ్డి, కార్యాలయం ఏవో మంగతాయారు, మండల పరిధిలో గ్రామ కార్యదర్సు లు, ఉపాధి హామీ ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌ఓబి నిర్మాణానికి సహకరించాలి - ఆర్డీవో ఇట్ల కిషోర్

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురంలో నిర్మించి తలపెట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల యజమానులు సహకరించాలని కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్ విజ్ఞప్తి చేశారు. పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పాడ సెంటర్ నందు నిర్మించ తలపెట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి స్థల యజమానులతో పిఠాపురం తహసిల్దార్ వారి కార్యాలయంలో ఆర్డీవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కిషోర్ మాట్లాడుతూ... ప్రజా అవసరాల దృష్ట్యా త్వరితగతిన ఆర్ ఓ బి నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉన్నదని, ఇందుకు సంబంధించి సుమారు 6 ఎకరాల భూమి అవసరమవుతుందని, సుమారు రెండు ఎకరాలు ప్రైవేటు భూమి సేకరించడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందజేయబడుతుందని, దీనికి స్థల యజమానులు అదేవిధంగా దుకాణదారులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలోరహదారులు భవనముల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆశ్రిత. డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రారెడ్డి, నాగేశ్వరరావు, గోవిందు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలి

**– డీఈఓ బ్రహ్మాజీరావు**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల వివరాలను ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిపి.బ్రహ్మాజీ రావు ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాజవొమ్మంగి లో ఉన్న మండల విద్యా వనరుల కేంద్రాన్ని ఆయన సందర్శించారు. మండలంలో వివిధ పాఠశాలలో ఒకటి నుండి పదవ తరగతి వరకు5126 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో1070 మంది విద్యార్థుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉండగా 600 మంది విద్యార్థులు వివరాలు సమోదు చేయడం జరిగిందని ఎంఈఓసూర్యా రెడ్డి తెలిపారు.మిగిలిన విద్యార్థులు వివరాలు ఈరోజు పూర్తి చేయాల్సిందిగా ఎంఈఓ సురయ్య రెడ్డిని డీఈవోఆదేశించారు. విద్యార్థులు వివరాలు బుధవారం సాయంత్రంలోగా ఆన్లైన్లో పూర్తి స్థాయిలో నమోదు చేయడం జరిగిందని సూరయ్య రెడ్డి విలేకరులకు తెలిపారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెయింట్ మేరీస్ పాఠశాలను డీఈఓ తనిఖీ చేశారు. పాఠశాల గదులను, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ తదితర సదుపాయాలు పరిశీలించి సంతృప్తివ్యక్తం చేశారు. ఈ మేరకు యాజమాన్యం కు తగు సూచనలు చేశారు.పాఠశాలకు యు డి ఐ సి రావాలంటే తమ పరిధిలో లేదని కమిషనర్ ఆఫీస్ నుంచి రావాల్సి ఉంటుందని ఇందు నిమిత్తం ప్రపోజల్స్ పంపించినట్లు అయితే కమిషనర్ ఆఫీస్ కి అందజేస్తామని డి ఈ ఓ పాఠశాల యాజమాన్యంకు తెలిపారు. డీఈఓ బ్రహ్మాజీ రావువెంట సీసీ విశ్వనాథం, ఎంఈఓ సూరయ్య రెడ్డి, సి ఆర్ పి శ్రీను ఉన్నారు.

## కాటన్‌కు నివాళులు

**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** సర్ ఆర్థర్ కాటన్ 125 వర్ధంతి సందర్భంగా సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజి కూడలిలో గల కాటన్ విగ్రహానికి గోదావరి కల్చరల్ అసోసియేషన్ సభ్యులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా ఖ్యాతి గాంచి కోట్లాది ప్రజలకు తాగునీరు, లక్షలాది హెక్టార్ల పంటపొ లాలకు సాగునీరు అందించే బ్యారేజి మన ప్రాంతంలో నిర్మించి పాడిపంటలుతో పాటు లక్షలాది మంది రైతులకు ఉపాధి కల్పిం చారని కొనియాడారు, అధ్యక్షులు రాకా రమణ, కార్యాధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు, కె.ఎన్.గౌరీ శంకర్, పుసులూరి శేషు కుమార్, ముడెడ్ల రమేష్,శ్రీరంగం శ్రీనివాసరావు, సత్యారావు, బొమ్మా రాములు,చిటికెన శ్రీక్రిష్ణ, దర్నాల శ్రీనివాస్, వ్యాగ్రేశ్వరుడు, అరిసెల రాంబాబు,పోచయ్య, తదితరులు పాల్గొన్నారు,

## రెవెన్యూ రికార్డులు తనిఖీ చేసిన ఆర్డీఓ

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం ఆర్డీఓ జె.సీతారామారావు రెవెన్యూ రికార్డు రూమ్‌ను తనిఖీ చేశారు. రికార్డు రూమ్‌లోని రూమ్ నెం.1, 2, 3 లను తనిఖీ చేసి రికార్డులన్ని మండలాల వారీగా మరియు సంవత్సరాల వారీగా భద్రపరిచారా, లేదా అని తనిఖీ చేశారు. డివిజన్‌లోని వివిధ మండలాలకు చెందిన ఎల్‌సిసి, అసైన్‌మెంట్, ల్యాండ్ అక్విజేషన్, హౌస్ సైట్లు, మొదలగు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ తెలుపుతూ, రికార్డులు ఏ విధంగా భద్రపరచాలి అన్న విషయాలను వివరించారు. అదే విధంగా ప్రతీరోజు ఇద్దరు సిబ్బందితో రాత్రిపూట కార్యాలయంలో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఆర్డీఓ వివరించారు.

## హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని సీనియర్ సివిల్ జడ్జ్ పి.రమణా రెడ్డి అన్నారు.బుధవారం రాజమండ్రి జిల్లా న్యాయసేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు స్థానిక కోర్టు అవరణం నుండి వాడపాలెం సెంటర్ వరకు ర్యాలీ చేపట్టి హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి బయటపడేందుకు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట అదనపు ఎస్.ఐ జ్వాల సాగర్,బార్ ప్రెసిడెంట్ ఎస్. సందీప్ కుమార్,సీనియర్ న్యాయవాదులు అల్లు భాస్కర రావు,ఏ.టి ప్రభాకర్,పలువురు న్యాయవాదులు,కోర్టు సిబ్బంది,స్థానిక పోలీస్‌సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌పై కేంద్ర బడ్జెట్‌లో వరాల జల్లు

**– అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి హర్షం**

**పెదపూడి, మేజర్ న్యూస్ :** రాష్ట్రం విడిపోయిన 10 సంవత్సరాల తరువాత ఆంధ్ర రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో పెద్ద పీట వేయడం శుభపరిణామమని అనపర్తి శాసన సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముందుగా ప్రధాని నరేంద్ర మోదీకి, ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ రకంగా బడ్జెట్ రావడానికి ఎంతో కృషి చేసిన నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ లకి అభినం దనలు తెలిపారు. అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ప్రత్యేక సాయం అందుతుందని పేర్కొన్నారు. దీంతో పాటు ఏపీలోని వెనకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు ఇవ్వడం హర్షణీయనని పేర్కొన్నారు. పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం అందిస్తారాన్నారు, విశాఖ–చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం ఇవ్వనున్నరని తెలిపారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేలకు నిధులు అందిస్తారాన్నారు. విశాఖ–చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తారాన్నారు. వీటితో పాటు ఏపీలోని వెనకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ అందజేస్తరన్నారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు ఇవ్వనున్నరని హర్షం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రం వరాల జల్లు కురిపించడం పై రాష్ట్ర ప్రజలకు ఎన్ డి ఎ ప్రభుత్వం పై మరింత నమ్మకం పెరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.

## అన్నవరప్పాడు వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు

**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయములో జూలై 24వ తేదీ బుధవారందేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశములు ప్రకారం తాడిపర్రు గ్రూపు దేవాలయంల కార్యనిర్వహణాధికారి ఎంవి రామయ్యపర్యవేక్షణలో గ్రామస్తులు, భక్తులు, శ్రీవారి సేవకులచే హుండీలు లెక్కింపు జరపగా 35 రోజులకు ప్రధాన హుండీల ద్వారా రూ 2,56,619 లు మరియు అన్నదాన హుండీ ద్వారా రూ 6,580 లు పెరసి రూ 2,63,199 లు ఆదాయం సమకూరినది అని ఆలయ కార్య నిర్వహణ అధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు .విదేశీ కరెన్సీ వెండి బంగారము వచ్చి ఉండలేదు అని ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. ఈ లెక్కింపులో ఆలయ సిబ్బంది తోపాటు స్వామివారి భక్తులు అన్నవరప్పాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూ సర్వేలో తప్పులు - ఇబ్బందులు పడుతున్న రైతులు

**– తప్పుల సవరణకు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి ప్రజల వినతి**

**అనపర్తి, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం హయంలో నిర్వహించిన భూ సర్వేలో అనేక తప్పులు జరగడంతో ఆ తప్పుల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో నిర్వహించిన భూ సర్వే గత ప్రభుత్వ అనాలోచితం, నియంత ఆలోచన వ్యవహారములతో సర్వే నిర్వహించడంతో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతి గ్రామంలోనూ సంబంధిత మండల సర్వేరు, గ్రామ సర్వేలు ఇతర సహాయ సర్వేలతో కలిసి గ్రామంలోని వ్యవసాయ భూములకు సంబంధించిన రైతులకు సమాచారం ఇచ్చి రైతుల సమక్షంలో భూ సర్వే నిర్వహించి ఏ విధమైన తగాదాలు లేకుండా సర్వే పూర్తి చేసి సంబంధిత రికార్డులలో నమోదు చేయాలి. గత ప్రభుత్వంలో పై అధికారుల ఒత్తుల వల్ల మండలంలో చాలా గ్రామాల్లో సర్వే అధికారులు ఫిజికల్ గా భూమి పైకి వెళ్లకుండా ఆఫీసుల్లో కూర్చుని శాటిలైట్ సిస్టం ద్వారా సరిహద్దులు నిర్ధారించి, వాటికి ఎల్ పి నెంబర్లు మంజూరు చేసి, వాటిని ఆన్ లైన్లో ఫీడ్ చేసినట్లు సమాచారం. ఆన్ లైన్లో నమోదు చేసినప్పుడు కూడా పాత సర్వే నెంబర్లు, అనుభవ దారుల పేర్లు, విస్తీర్ణములు ఇలా అనేక తప్పులు ఎక్కువగా జరిగాయి. అధికారులు చేసిన తప్పుల వల్ల ఈరోజు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రీసర్వేలో జరిగిన కొన్ని తప్పులకు సవరించే అవకాశం కూడా కల్పించలేదు. సవరించే అవకాశం ఉన్నవాటికి కూడా సవరించుకునేందుకు అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం శూన్యంగా ఉందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత సర్వే నెంబరు తప్పుగా నమోదైతే అందుకు సవరించే మార్గమే లేదని చెబుతున్నట్లు తెలుస్తుంది. పాత సర్వే నెంబర్ తప్పుగా నమోదైతే రిజిస్ట్రేషన్ కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ చేయుటకు నిరాకరిస్తున్నారని రైతులు అంటున్నారు. ఒకవేళ పాత సర్వే నెంబర్ తప్పు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ జరిగితే ఈ. సి. సర్టిఫికెట్లో తప్పుడు సర్వే నెంబర్లతో రావడంతో కొత్త ఇబ్బందులు మొదలవుతున్నాయి. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ ఇబ్బందులను తెలుసుకుని రీసర్వేను నిలుపుదల చేసింది. అసలు ఈ రీ సర్వే అమల్లో ఉంటుందా లేక రద్దవుతుందా అన్న విషయం అంతు చిక్కడం లేదు. రీ సర్వే ప్రకారం కొనసాగే అవకాశం ఉంటే రీసర్వే లో జరిగిన తప్పులను సవరించుకునేందుకు ప్రజలకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అణగారిన వర్గాల ఆవేదనే జాషువా కవిత్వం

**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** అణగారిన వర్గాల ఆవేదనే జాషువా కవిత్వమే అని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డా.జోశ్యుల కృష్ణబాబు తెలిపారు. బుధవారం స్థానిక వరహాలయ్యపేటలో యాసలపు సూర్యారావు భవనంలో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో జాషువా వర్ధంతి సభ జరిగింది. ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం, ప్రజానాట్యమండలి కళాకారులు దారపురెడ్డి కృష్ణ, నీలం శ్రీను, దారపురెడ్డి సత్యనారాయణ, వడ్డి సత్యనారాయణ, సిరపురపు శ్రీను, ఐద్వా నాయకులు రొంగల సుబ్బలక్ష్మీ, తదితరులు ప్రసంగించారు.

## రూ.11.56 లక్షలు శ్రీ మరిడమ్మ హుండీ ఆదాయం

**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్య నిర్వాహణాధికారి సిహెచ్. రామ మోహనరావు, ఛైర్మన్ చింతపల్లి బ్రహ్మజీల పర్యవేక్షణలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఇఓ రామ మోహనరావు తెలుపుతూ 31 రోజులకు గాను రూ.11,56,914/–లుఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఎం.ఎస్.ఎన్. ఛార్టిస్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్.వి.చందన,కార్యనిర్వాహణాధికారి జె.సత్యనారాయణ, భక్తమండలి సభ్యులు, రెవెన్యూ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది, పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముక్కామల శాఖా గ్రంధాలయంలో అయ్యంకి జయంతి వేడుకలు

**పెరవలి,మేజర్‌న్యూస్ :** ముక్కామ లఇనుపకోళ్ల రాఘవరావుమెమో రియల్ శాఖ గ్రంథాలయంలో జూలై 24వ తేదీ బుధవారం గ్రంథాలయ పితామహులు పద్మశ్రీ శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య గారి 134వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈకార్యక్రమంలో కరటూరి విశ్వనాథం రాయపాటి అక్కా రావు నిడదవోలురామకృష్ణ బాబ్జి,చదవరులు పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా గ్రంధాలయాలు కోసం అయ్యంకి చేసిన సేవలుమరువలేనివని గ్రంధాలయాధికారి ఎం వెంకటేశ్వర్లు తెలియజేశారు .

## ఇర్రిపాక ఎంపీపీ స్కూల్‌లో విద్యార్థులకు బుక్స్ బ్యాగ్స్ పంపిణీ చేసిన జగ్గంపేట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ మాజీ చైర్మన్ జ్యోతుల మణి

**జగ్గంపేట,మేజర్‌న్యూస్:** ఇర్రిపాక మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట కో–ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ మాజీ చైర్మన్ జ్యోతుల మణి చేతుల మీదుగా బుక్స్, బ్యాక్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి అందర్నీ బాగా చదువుకుని ఉన్నత విద్య ద్వారా మంచి ఉద్యోగాలు పొంది దేశ భవిష్యత్తును, రాష్ట్ర భవిష్యత్తును మార్చి సొంత ఊరు ఇర్రిపాకకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈకార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రామకృష్ణ, బస్వా చినబాబు, పంతం సత్యనారాయణ, జ్యోతుల వీరభద్రరావు, పంతం తమ్మి రాజు(బాబు) కోనేటి వెంకటేశ్వరరావు, పందుల కృష్ణ, పడాల సుబ్రహ్మణ్యం, అడపా నానాజీ తదితరులు పాల్గొన్నారు.